# సబ్ ఇన్‌స్పెక్టరులో వచ్చిన మార్పు

రచయిత:

గౌరావఝుల వెంకటసుబ్బరామయ్య

౧

శారదాదేవి స్థాపించిన శారదామందిరంలో పలువురు అనాథలు వచ్చిచేరుచుండిరి. అచ్చట బీదలకు ఉచితవిద్యగరుపబడుచుండెను. అన్నివసతులు ఏర్పరచి చేతిపనులు నేర్పుచుండిరి. సబ్ ఇన్‌స్పెక్టరు మోహన్ శారదామందిరపు ఆదర్శములను పత్రికలలో చదివి ఆశ్చర్యచకితుడగుచుండెను. జాతీయ సంస్థ ఈవిధముగా వృద్ధిగాంచుట అతనికి కూడా ఇష్టమే. స్వాతంత్ర్యవాంఛ కొంతసేపు ప్రత్యక్షమూర్తియై ఎదుటనిలబడేది. ఆభావములోనే తల్లీనుడై ప్రత్యక్షముగా తాను ఒక దేశసేవకుడననిన్నీ, దేశసేవచేయుటకు తనకు పూర్తిహక్కుకలదనిన్నీ భావించేవాడు. ఇది వట్టిభావనే. ఇంతలో అధికారమదం ఆవరించేది. ఇంతేకాదు. ఇప్పుడతనికి స్వాతంత్ర్యం, అందులో స్త్రీ స్వాతంత్ర్యం సుతరాంగిట్టదు. దీనికి అతని స్వేచ్ఛావివాహఫలితమే కారణమై యుండునా?

౨

మోహన్‌ను బెజవాడకు బదలాయించిరి. అచటకు పోయినతరువాత అతనిమనసు ఒకవిధముగా మారిపోయెను. తనకండ్లముందర ఒకస్త్రీ ఇంతప్రఖ్యాతి గడించుట హాస్యాస్పదముగా నుండెను. ఇదే ఈర్ష్యగా మారెను. ఎటులైనా ఆమె ప్రతిష్టాభంగము చేయుటే అతని ముఖ్యోద్దేశమయ్యెను.

కొన్నిరోజులుగడచెను. ఆశ్రమ ప్రతిష్ట దినాదినాభివృద్ధి గాంచుచుండెను. అచట తయారైన గుడ్డలు, నవారు, కుట్టుపనులను జనులు అభిమానముతో కొనుచుండిరి.

మోహన్ సమయమునకు వేచియుండెను. ఒకనాడు ఆశ్రమ దేశసేవికలు కల్లుదుకాణములవద్ద, విదేశవస్త్రదుకాణములవద్ద పికెటింగు చేయసాగిరి. జనులకు వాటివల్ల కలుగు అనర్థములను తెలియపరచుచుండిరి. ఇంకేం, ఒరుకు దొరికింది. కండ్లుమూసుకొని ఆజ్ఞ ఇచ్చాడు. గొర్రెలగుంపులో తోడేళ్లుపడ్డట్టే. పాపము అనేక స్త్రీలు గాయపడిరి. అనేకమంది దెబ్బలకు తాళలేక మూర్ఛితులైరి. మోహన్ ఈ బీభత్సదృశ్యమంతా చూచి నిర్విణ్ణుడై నిలచియుండెను. కొంతసేపటికి లాఠీచార్జి ఆపుదల చేసి ఇంటికి పోయెను. ఇది అధికారదుర్వినియోగమా! లేక స్త్రీస్వాతంత్ర్యద్వేషమంటారా!

౩

సాయంత్రం ౫ గంటలప్పుడు మోహన్ పడకకుర్చీలోకూర్చొని రిపోర్టువ్రాస్తూయుండెను. అప్పుడతనికి సాహసముతో దెబ్బలుతినుచున్న స్త్రీల అహింసాతత్వము కన్నులఎదుట ప్రత్యక్షమయ్యెను. నేనెవరు? నావుద్దేశ్యమేమిటి? ఇప్పుడది ఇట్లుమారిపోవుటకు కారణమేమి?

అని ఆలోచింపసాగెను. నేను ఒకప్పుడు స్వాతంత్ర్య దేవతకు పూజారినేకదా? స్వాతంత్ర్యం పేరు వినగానే మనసు ఉత్సాహపూరితమై పోయేది. నేడు దానిమాటగూడా నేను విన సహించలేకపోవుటకు కారణమేమై యుండును? అధికారం దానికి అడ్డుఅందామా? నిజమే, అధికారమనుబోనులో నున్నంతవరకు మనిషికి స్వాతంత్ర్యం ఎక్కడిది?

అదేకాదు, నావివాహసంబంధమునకు తలిదండ్రులుచేసిన ప్రయత్నమునే ఒప్పుకొనక పిట్టగోడలుదాటి బైటపడ్డా. ఈ స్వాతంత్ర్యమునుగురించే ఒకప్పుడు మిత్రులముందర బడాయిలు కొట్టేవాణ్ణి. సమవయస్కుల స్తుతులకు పాత్రుడనై ఇంతటి స్వేచ్ఛావాది లేడనిపించుకున్నా.

ఈ స్వాతంత్ర్యముగురించే చేసుకున్న భార్యను సైతము వదిలివేసేస్థితి పట్టింది. చదువుకున్నపిల్లను పెండ్లాడి స్త్రీస్వాతంత్ర్యమునకు చేయూత ఒసగుదామనుకున్నా. అందుకనే తల్లిదండ్రుల ఆజ్ఞను ఉల్లంఘించి పెండ్లి చేసుకున్నా. వివాహమైనపిమ్మట స్త్రీ స్వాతంత్ర్యం ప్రత్యక్షజీవనంలో పనికిరాదని నాకు నమ్మకం కలిగింది. దానివల్ల సుశీలకు నాకు మనస్పర్థ కలిగింది. సుశీల స్వాతంత్ర్యం నాకు గిట్టదు; నాచండశాసనం సుశీలకు. తుదకు ఆ ఆశకూడా అడుగంటింది. ఒకనాడు విసిగి ఆమెఇల్లువదలి వెళ్లిపోయింది. ఇలా అగునని, నా జీవిత మిలా మారునని కలలోనైనను తలంచకపోతిని గదా! ఇటు తలిదండ్రులకు, అటు భార్యకు సరిపడలేదు. నాగతి ఇంతేనా! క్రియాశూన్యమగు తనజీవితమును తలపోయుచు ఎలాగో రిపోర్టుముగించెను.

ఆఁ. శారదనెక్కడనో చూచినట్లుగుర్తే! చెపుమా! ఎక్కడచూచివుందును? ఎక్కడ చూస్తేనేం, అది నాకు అనవసర మనుకొని కుర్చీలోనుండి చివుక్కునలేచి రిపోర్టును పోష్టుకుపంపెను.

ఇంతలో మరల వెనుకటిదృశ్యము జ్ఞప్తికివచ్చెను. అధికారి న్యాయపాలకుడుగా వుండవలెనా? లేక నిరపరాధులైనవాళ్లను అందులో స్త్రీలను కొట్టించుట భావ్యమా? దీనికి నాకు ప్రాయశ్చిత్తమేమి? అని తలంచుచు దృఢనిశ్చయుడై అప్పుడే తన సబ్ఇన్స్పెక్టరు పదవికి రాజీనామాఇచ్చి తన ఉద్దేశ్యమును పత్రికలలో ప్రకటించెను.

౪

నిన్న మోహన్ లెక్చరయ్యేను. ఎక్కడ చూచినా వారిప్రసంగమే. వినినవాండ్లందరు తన్మయులైరి. కనీసం రెండుకన్నీటిబొట్లైనా విడువనివారుండరు. ఈ ఆత్మానందం, ఈ సాధారణజనుల ప్రేమదృష్టి, నిరాడంబరజీవన సౌఖ్యం అక్కడవున్నదా? ఎంతతారతమ్యం! ఎంతఆనందం! దీన్నే పెద్దలు స్వర్గసౌఖ్యమంటారేమో! స్వర్గసౌఖ్యంమటుకు దీనికంటే ఎక్కువా? ఈ ఆత్మోన్నతికి, ఆ ఆత్మగ్లానికి ఏమిసామ్యం? ఈ శాంతమునకు, ఆగర్వమునకు ఎంత తేడా! ఈస్వర్గీయానందంతో, ఆకృత్రిమక్షణికానందం—కాదు, కాదు—అహంభావము తులతూగుతుందా? అక్కడ అప్పుడు, సాధారణజనులభయానికి కారణమైనాడు. మరి ఇక్కడో వాళ్లప్రేమకు పాత్రుడైనాడు. ఈత్యాగం, ఈసచ్చరిత్ర జనులకు ఆదర్శప్రాయమౌతుంది. ఆగర్వం, అధికారమదం ఉన్నగౌరవాన్ని జనసాధారణ దృష్టిలో తగ్గిస్తుంది.

... ... ...

నేడుకూడా మోహన్ లెక్చరే. రిజర్వు పోలీసుదళం దిగింది. చూద్దాం, మోహన్

భయపడి వెనుకంజవేస్తావో, లేక ధైర్యముతో నిలబడుతావో, మోహన్! ఇదే పాకరు సమయం. పేరువచ్చినా, ప్రతిష్ఠవచ్చినా ఇప్పుడే. వెనుకంజవేశావా కలకాలం మాట వుంటుంది, శరీరాన్ని నమ్ముకొని పోషించి, ఇన్నాళ్ళనుంచి ఏమిసంపాదించావు? అది అనిత్యమైనది. దాన్ని నమ్ముకుంటే అప్రతిష్ఠే చేతికి చిక్కుతుంది. జనులకు మార్గదర్శివి కావాలె నన్నుకొంటే త్యాగంచెయ్యి!

... ... ...

జనులు క్రిక్కిరిసి కూర్చున్నారు. ఇసుక వేస్తే రాలడంలేదు. అందరు చిత్ర ప్రతిమలలాగు కూర్చున్నారు. మోహన్ ఒక్కొక శబ్దము జనులహృదయములో ములుకులవలె నాటుకొని పోవుచుండెను. ఇంతలో పోలీసు పటాలం దిగింది. మొదట మాటలతో ఆపచూచారు. చేతకాలేదు. లారీచార్జీకి ఆర్డరైంది. అనేకమందికి దెబ్బలుతగిలినవి. చాలామంది తప్పించుకొని బైటపడ్డారు. పోయినవాళ్లు పోగా ఏకొద్దిమందో మిగిలారు. మోహన్ కూడా తుదకు దెబ్బలకు గురికాక తప్పినది కాదు. తలమీద బలమగు దెబ్బతగిలెను. తాళజాలక స్మృతితప్పి క్రిందపడెను. అంతటితో సభానాటకము ముగిసెను. వాలెంటీరులు అతనిని హాస్పిటలుకు చేర్చిరి. కొంతమంది చనిపోయినాడనే అనుకున్నారు. కాల మహిమ! ఒకప్పుడు అనేకమందిని లారీదెబ్బలకు గురిచేసినాడు; నేడు తను గురికావలసి వచ్చింది.

... ... ...

నాలుగు రోజులవరకు మోహన్ కండ్లు తెరువలేదు. 5-వ రోజు కండ్లు తెరచెను. ప్రక్కన చింతాక్రాంతురాలై కూర్చొని తల కట్టును సవరించుచున్న సుశీలను చూచెను. వెంటనే కండ్లుమూసుకొనెను. ఆమెను చూచుట కిష్టములేక నేనా?

శారదా సుశీలలు ఒక రేనను వ్రాహ స్థిరపడిన మీదటనే ఆమెను చూడగలిగెను.

'నవ్వులతీవ' బరంపురంవారి కడుపుబ్బనవ్వించు హాస్యగ్రంధములు.

వెలస్వల్పము! కొలదిప్రతులేగలవు!!

1 పెళ్లాన్ని ఎలాపిలవడం? తృతీయముద్రణం (తెలుసుకోదగినహంశాలు ఎన్నోవున్నాయి.)
2 అనుమానాలు ఆయన-ఆవిడ (నిజంగా చదివితీరవలసిందే)
3 ధ్రువ (పౌరాణికమేగాని విషయనిరూపణ చూడదగినది)
4 చింకిజోడు (జోడుమాట్లాడ్డం బహు ఆశ్చర్యంగావుంటుంది.)
5 తాళంచెవితగాదా (ఒకఇంటి తాళంచెవి ముచ్చట. భార్యాభర్తల యందు తాళంచెవి తెచ్చిన గొప్పతగాదా.)

ఈ అయిదుగ్రంథములును 0-5-0 అణాల పోస్టుముద్రలు పంపువారికి పోస్టేజీ మేమేభరించి పుస్తకముల నందజేస్తాము. గ్రంథాలయములవారు 0-4-6 అణాల ముద్రలు పంపినచాలును. ఆలసించిన యీతరుణము దొరకదు.

వలయువారు :—

కాంచనపల్లి వేంకటరంగారావు, 'సంపాదకుడు' నవ్వులతీవ, బరంపురం (గంజాంజిల్లా.)